ప్రజాశక్తి
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



27వ మహాసభల సందర్భంగా 27 అరుణ పతాకాలతో అగ్రభాగాన నడుస్తోన్న రెడ్ షర్ట్ మహిళా వలంటీర్లు

ఉత్తేజం.. ఉధృతం.. ఉద్యమం..!

మల్లు స్వరాజ్యం నగర్(విఆర్ మైదానం)లో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బృందాకరత్, ఎంఎ బేబి, బివి .రాఘవులు ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, బి. వెంకట్, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తదితరులు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర 27వ మహాసభలు అత్యంత ఉత్సాహపూరిత వాతవరణంలో సోమవారంతో ముగిశాయి. మూడ్రోజులు నగరంలోని సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)లో జరిగిన సభలు విఆర్సి మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలతో ముగిశాయి.. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఐదొందల మంది ప్రతినిధులు మూడు రోజులు రాష్ట్రంలోని ప్రజల పరిస్థితుల్లో చర్చించారు. క్షేత్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలకు మరింత పదును పెట్టాలని మహాసభలో నిర్ణయం తీసుకున్నారు. ఎంతో ఉత్తేజంగా ముగిసిన సభల్లో ఉధృత ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానం చేశారు... " కమ్యూనిస్టులు ఎక్కడున్నారు.. బలహీనపడుతున్నారు " అనే వారికి కమ్యూనిజం అజేయం అనేలా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మహా ప్రదర్శనతో విమర్శకుల నోరు వెళ్లబెట్టేలా నిర్వహించారు. ఎరుపు మయమైన నగరంలో రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతులో నెల్లూరు వీధులు ఎర్రబారాయి. మరో మూడేళ్లకు అవసరమైన చైతన్యంతో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు తమ గమ్యస్థానాలకు పయనమయ్యారు..

- ◆క్షేత్ర స్థాయి పోరాటాలకు పదును
- ◆ముగిసిన సిపిఎం రాష్ట్ర మహాసభలు
- ◆రాష్ట్ర కార్యదర్శివర్గంలోకి మళ్లీ 'మూలం'
- ◆నెల్లూరు ఆతిథ్యానికి రెడ్ సెల్యూట్
- ◆ఎర్రజెండా పతాక యాత్ర
- ◆నగర వీధులు ఎరుపుమయం
- ◆భారీ బహిరంగ సభ
- ◆సిపిఎం శ్రేణుల్లో నూతనోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వార ప్రజలను పార్టీలోని తీసుకురావాలని, ఇప్పటి వరకు జరిపిన ఉద్యమాలకు మరింత పదను పెట్టడం ద్వార ప్రజలకు దగ్గర కావాలని సిపిఎం తీర్మానించింది. మూడ్రోజులపాటు సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)లో నిర్వహించిన ఆపార్టీ 27వ రాష్ట్ర మహాసభలు సోమవారం రాత్రితో ఘనంగా ముగిశాయి..

మూడు రోజులు మూడేళ్ల కాలంలో నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకున్నారు. నాలుగేళ్లుగా విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే ఉండాలని జరిపిన కార్మికుల ఆందోళనలు, నెల్లూరు జిల్లాలో ఎపి జెన్కో థర్మల్ ప్రాజెక్టును ప్రభుత్వమే నిర్వహించాలని ఏడాది నిర్వహించిన పోరాటాలు, తిరుమల అటవీ సమస్య, మన్యంలో సమస్యపై చేసిన పోరాటాలతో పాటు నెల్లూరు నగరంలో మున్సిపల్, అంగన్‌వాడీలు, ఆశాలు, దోమల నివారణలను మహాసభలో సమీక్షించారు. ప్రతినిధులు తమ ప్రాంతాల్లో జరిగిన పోరాటాలను సభలో ప్రవేశపెట్టిన సమయంలో అందరూ అభినందించారు. రానున్న మూడేళ్లలో పార్టీ నిర్వహించాల్సిన ఆందోళనలు, కార్మికులు, యువకులు, ఇతర రంగాల్లో ఎలా పనిచేయాలనే విషయాలపైనా సభలో

▸ 2లో

మహాసభల సందర్భంగా నగరంలో ఎర్రసైన్యం కవాతు

ఎర్రజెండా జైత్ర యాత్ర..!

నగర వీధులు ఎరుపుమయం -కామ్రేడ్స్‌లో నూతనోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో ఎర్రజెండా జైత్రయాత్ర సాగింది..మహాసభల సందర్భంగా ప్రచారంతో వారం రోజులు ఎర్రగా మారిన నగరంలో సోమవారం ఎర్రదండు ప్రదర్శనతో ఒక్కసారిగా నగర వీధులు ఎర్రబారాయి.. సిపిఎం పతాకాలు. చేబూని . రెడ్‌షర్ట్ వలంటీర్లు కవాతు...వివిధ కళారూపాల ప్రదర్శన.. వివిధ ప్రాంతాల నుంచి తరలొచ్చిన ఎర్రసైన్యంతో ఎటు చూసినా ఎరుపుమయే.. కమ్యూనిస్టులు కాస్త బలహీనపడ్డారు..అనే వారి నోళ్లు వెళ్లబెట్టారు... సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ఎబిఎం కాంపౌండ్ నుంచి రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు ప్రారంభమైంది. ఖాకీ టోపి. ఎర్ర చొక్కాతో పురుషులు, చీరలతో మహిళలు అగ్రభాగాన నడిచారు. 27 మంది మహిళలు అరుణపతాన్ని

▸ 2లో

డిప్యూటీ మేయర్‌గా తహసీన్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్ ఎన్నిక య్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ,జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధ్యక్షత వహించి కార్పొరేషన్ కార్యాల యంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వైసిపి అభ్యర్థిగా షేక్ కరీముల్లాను కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, వేలూరు ఉమా మహేష్ ప్రతిపాదించారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్‌ను కార్పొరేటర్లు కరణం మంజుల, కర్తం ప్రతాప్‌రెడ్డి ప్రతిపాదించారు. ఇద్దరు అభ్యర్థులకు మద్దతుదారులు చేతులు ఎత్తి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ స్థానానికి పోటీకి నిలిచిన వైసిపి అభ్యర్థి కార్పొరేటర్ కరీముల్లాకు 12 ఓట్లు రాగా , స్వతంత్ర అభ్యర్థిగా డిప్యూటీ మేయర్ స్థానానికి పోటీ చేసిన కార్పొరేటర్ తహసీన్‌కు 41 ఓట్లు వచ్చాయి. దీంతో డిప్యూటీ మేయర్ గా తహసీన్ ఎన్నికైనట్లు ప్రిసైడిరగ్ అధికారి కె. కార్తీక్ ప్రకటించారు. ఎన్నిక ప్రక్రియలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

తహసీన్‌ను అభినందిస్తున్న కూటమి నాయకులు

ప్రజా అజెండాతో రాజకీయ పోరాటం
▸ 8లో

'ఉపాధి' హామీ పనులపై ప్రత్యేక దృష్టి
▸ 2లో

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
▸ 2లో

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మానవతా దక్పధంతో వ్యవహారించాలని కలెక్టర్ ఆనంద్ అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పిడి గంగా భవాని, ఎపియంఐపి పిడి శ్రీనివాసులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి చర్యలు తీసు కోవాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

మొత్తం 294 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 294 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి128, మున్సిపల్‌శాఖకు సం బంధించి18, పోలీసు శాఖలకు సంబం ధించి11 , సర్వేకు 41 , పంచాయతీ రాజ్‌శాఖకు25, మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉత్తేజం..ఉద్ధృతం..ఉద్యమం..

మొదటి పేజీ తరువాయి

తీర్మానంచేశారు,. యువతను అభ్యుదయవాదులుగా మార్చాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మూడు రోజుల మహాసభల్లో 39 తీర్మానాలు ప్రవేశపెట్టారు. మూడు రోజుల సభలను . పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి,. బివి రాఘవులు, అరుణ్‌కుమార్, హేమలత పరిశీలించారు. ప్రతినిధుల చర్చలు, పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు , భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక అన్ని విషయాలను పరిశీలించారు. ఎం ఎ బేబి. రాఘవులు చివరిగా మాట్లాడారు. ప్రతినిధులకు దిశనిర్దేశం చేశారు. మూడు రోజులు సాగిన మహాసభలు అత్యంత ఉత్సాహ పూరిత వాతవరణంలో జరిగాయి.

రాష్ట్ర కార్యదర్శిగా వివిఎస్ఆర్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు. మూడు రోజులపాటు జరిగిన సభల్లో ప్రతినిధులు నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరు విద్యార్థి ఉద్యమ నుంచి వచ్చి యువజన, రైతు , ఉద్యమాలకు నాయకత్వం వహించిన శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా, మద్రిపూడి మండలం, కెల్లంపల్లి గ్రామానికి చెందిన ఆయన కావలి జవహార్ భారతిలో డిగ్రీ పూర్తి చేశారు. నెల్లూరు లా కాలేజీలో లా చేశారు. అనంతరం పార్టీ బాధ్యతలు తీసుకున్నారు. విజయవాడ, హైదరాబాద్, ఢిల్లీలో పనిచేశారు. 15 మందితో రాష్ట్ర కార్యదర్శివర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌ను తిరిగి కార్యదర్శివర్గంలోకి తీసుకున్నారు. 50 మందితో రాష్ట్ర కమిటీ ఏక గ్రీవ ఎన్నిక జరిగింది. ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య మరో మూడేళ్ళ నాయకత్వానికి స్వాగతం పలికారు..విఆర్‌సి మైదానం (మల్లు స్వరాజ్యం)నగర్‌లో జరిగిన బహిరంగసభ విజయవంతమైంది. జిల్లాతోపాటు చిత్తూరు, తిరుపతి, కడప, ప్రకాశం ,ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చారు. సిపిఎం మహాసభలు ఆపార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది.

ఆహ్వాన సంఘానికి రెడ్‌సెల్యూట్...!

నెల్లూరు నగరంలో 1978లో పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య నేతృత్వంలో 13వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. 47 సంవత్సరాల తరువాత నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో (సీతారాం ఏచూరి)నగర్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన ఐదు వందల మంది ప్రతినిధులు, మరో ఐదొందల మంది వలంటీర్లు, ఇతర నాయకులకు ఆహ్వాన సంఘం చక్కటి ఏర్పాట్లు చేసింది. ప్రతి రోజూ ఉదయం , మధ్యాహ్నం,రాత్రి వెయ్యి మందికి టిఫిన్ , భోజనం అందించారు. మెడికల్ క్యాంప్, అను నిత్యం సోషల్ మీడియా ప్రసారాలు, వసతి, రవాణా, అన్ని విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించడంతో మహాసభ ముగింపులో నెల్లూరు జిల్లా అహ్వాన సంఘానికి రెడ్‌సెల్యూట్ చెప్పింది.

అగ్రనేతల సింప్లిసిటి

నగరంలో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభలను ఆపార్టీ సీనియర్ నాయకులు, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకతర్, ఎంఎ బేబి హాజరయ్యారు. ఆపార్టీ అగ్రనేతలు అతి సామాన్యంగా కనిపించారు. ఏసి స్టేడియం సమీపంలోని ఓ టీ దుకాణానికి వెళ్లిన ఇద్దరు అక్కడ అందరితో కలిసి టీ తీసుకున్నారు. నేతల సింప్లిసిటి చూసిన స్థానికులు కొంత ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఎర్రజెండా జైత్ర యాత్ర..!

మొదటి పేజీ తరువాయి

నడిచారు. సిపిఎం అగ్రనాయకులు బృందాకరత్, ఎంఎ బేబి, బివి రాఘవులు, వి. శ్రీనివాసరావు, టాప్‌సెస్ జీపులో ప్రజలకు అభివాదం చేశారు. సిపిఎం జిందా బాద్...కమ్యూనిజం అజేయం నినాదాలతో నగర వీధులు మారుమోగాయి.. కనకమహల్ సెంటర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వద్దకు రాగానే ఒక్కసారి సిపిఎం నేతలు, కార్యకర్తలు ఉద్వేగానికి గురయ్యారు. సుందరయ్యకు రెడ్‌సెల్యూట్ అంటూ నినదించారు. అగ్రనేతలు ఆయన విగ్రహానికి పూలమాల వేశారు., అక్కడ డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, డాక్టర్లు, సిబ్బంది ర్యాలీకు స్వాగతం పలికారు. ఏసి సెంటర్.. గాంధీబొమ్మ, ట్రంకురోడ్డు మీదుగా విఆర్‌సి వరకు ర్యాలీ సాగింది. వెంకటరమణా హోటల్ వద్ద లాయర్లు పూలమాల చల్లి స్వాగతించారు. ఈ ప్రాంతమంతా సిపిఎం జెండాలతో రెపరెపలాడాయి. నినాదాలతో దద్దరెల్లింది. ర్యాలీలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్తూరు,తిరుపతి, ప్రకాశంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆపార్టీ శ్రేణులు హాజరయ్యారు. విఆర్‌సి మైదానంలో అగ్రనేతలకు ఆపార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

వేదిక ప్రత్యేక ఆకర్షణ

నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానం (మల్లు స్వరాజ్యం) వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. . ప్రత్యేక కళాకారులు శ్రమించి దీనిని భారీగా సెట్టింగ్‌లతో ఏర్పాటు చేశారు. కేరళ తరహా అద్భుత వేదికను సిద్ధం చేశారు. 27 అరుణపతా కాలకు బ్యాంక్‌గ్రౌండప్‌లో ఏర్పాటు చేశారు. కొత్త తరహాలో బహిరంగ సభ వేదిక ఏర్పాటు చేశారు. భారీగేట్లు, ప్రతినిధులకు, మీడియాతోపాటు ర్యాలీని నిర్వహించడానికి వలంటీర్లు సిద్ధం చేశారు. 47 సంవత్సరాల తరువాత జరుగుతోన్న 27వ రాష్ట్ర మహాసభలు గుర్తుండిపోయేలా ఆహ్వాన సంఘం బహిరంగ సభ , వేదిక చేశారు. ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించారు.

'ఉపాధి' హామీ పనులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టిసారించాలణజ కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ, హౌసింగ్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్, ఎంఎస్ఎంఈ సర్వే, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదల్కైన అంశాలపై సబ్‌కలెక్టఱ; ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతిరోజూ లక్ష పని దినాలు లక్ష్యంగా ఎంపిడిఒలు, ఎపి ఒలు, ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి ఉన్నాయ న్నారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిసస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాల న్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మెదల్కైన దశలను పక్కాగా అమలు చేయా లన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మ్యూటేషన్లు, పట్టా సబ్ డివిజన్లు, ఆన్‌ల్కెన్ ఎఫ్ ల్కెన్ సర్వే మొదల్కైన రెవెన్యూ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డిఆర్ఒ ఉదయ భాస్కర్ , జెడ్‌పి సిఇఒ విద్యారమ, హౌసింగ్, డ్వామా, డిఆర్‌డిఎ పిడి లు వేణుగోపాల్, గంగా భవాని, నాగరాజకుమారి, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయన్,వెంకట రమణ, డిఇఒ బాలాజీ రావు,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య ,జిల్లా సర్వే అధికారి నాగశేఖర్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

డిప్యూటీ మేయర్‌గా తహసీన్

మొదటి పేజీ తరువాయి

నగర అభివృద్ధికి కృషి : తహసీన్

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్ మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన మంత్రి నారాయణ, రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎన్‌డిఏ కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ నగర అభివద్ధికి తన శక్తి మేరకు కషి చేస్తానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఆమె చెప్పారు.

డిప్యూటీ మేయర్ తహసీన్

54 డివిజన్లలో జెంఎవ ఎగురవేస్తాం..
ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

డిప్యూటీ మేయర్ స్థానానికి ఎన్నిక ప్రకియ పూర్తియి, తమ మద్దతు దారురాలైన మహిళా కార్పోరేట్ తహసీన్ ఎన్నికైన అనంతరం మీడియాతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో నగరం, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని 54 డివిజన్లలో తాము బలపరిచిన అబ్యర్థులను గెలిపించుకొని తీరుతామన్నారు. తమ అభ్యర్థుల గెలుపించుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌బాబుకు బహుమతిగా అందజేస్తామన్నారు. డిప్యూటీ మేయర్‌గా తహసీన్‌ను ఎన్నుకునేందుకు సహకరించిన మంత్రి నారాయణ, కూటమి నేతలు, కార్పొరేటర్లు అందరికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

తహసీన్‌కు అభినందనలు

నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్‌ను మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కష్ణారెడ్డి అభినందించారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన అనంతరం మంత్రి నారాయణ నివాసంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిని తహసీన్ కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు తహసీన్‌ను ప్రత్యేకంగా అభినందించి నెల్లూరు నగర అభివద్ధికి కషి చేయాలని సూచించారు. కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిప్యూటీ మేయర్ తహసీన్ ను అభినందించారు.

గెలుపు.. ఓటములు సహజం..
ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ పూర్తియిన అనంతరం ఎంఎల్‌సి, వైసిపి నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, తాము ఎప్పుడూ ప్రజలతోనే ఉంటామని చెప్పారు. ప్రజలకు అన్యాయం జరిగిన సమయంలో వారి పక్షాన నిలిచి ప్రభుత్వంతో పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి అధినేత వైఎస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరులో సోమవారం వాల్‌పోస్టర్‌ను స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన యాదవ్ ఆధ్వర్యంలో అవిష్కరించారు .వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 5న కలెక్టరేట్ ఎదుట కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా నిర్వహిస్తున్న "ఫీజు పోరు ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుర్రా మధుసూధన్ యాదవ్ పిలుపునిచ్చారు.

సరస్వతి పూజ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సిద్ధార్థ స్కూల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ నిర్వహించారు.ఆ స్కూల్స్ కరస్పాండెంట్ జి.రామారావు సరస్వతీ పూజను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు సోమవారం శ్రీనగర్ కాలనీలోని వద్ధ దంపతులకు బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకుడు బి. సురేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజాశక్తి- కందుకూరు

అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాల యంలో ప్రజా విజ్ఞప్తుల వేదిక కార్యక్రమము సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్య లనుత్వరి తగతిన పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. మండలం లోని పలుకూరు గ్రామం చెందిన కె .హేమంత్ సర్వే నెంబర్ 923 /5 లో 85 సెంట్లు భూమి ఉందని ఆన్లైన్లో చేయాలని ఆమెకు సమస్యను వివరించారు. పశుసంవ ర్ధక శాఖ సహాయ సంచా లకులు డాక్టర్ జె చంద్ర మోహన్ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో...

కందుకూరు పురపాలకసంఘ కార్యాలయయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమాము ద్వారా 7 ఆర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 9177700267 ఫోన్ నెంబర్ ద్వారా తెలియజేయాలని సూచించారు.

అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ శ్రీ పూజ

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని 132 కేవీ థర్మల్ స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు జరుగుతోన్న దృష్ట్యా మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు థర్మల్ స్టేషన్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె. మధుసూధన్‌రెడ్డి అన్నారు. కోవూరులోని కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు పట్టణం, మండల పరిధిలోని గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా లైటింగ్ సరఫరా ఇవ్వడం జరుగుతుం దన్నారు. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం త్రీఫేజ్ సరఫరా ఉదయం 4 నుంచి 8 వరకు.. మిగిలిన సరఫరా మధ్యాహ్న 1 గంట నుంచి సాయంత్రం 6 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులు త్రీఫేస్ సరఫరాలో మారిన సమయాలను గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ జ్యోతి

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి.

ప్రజాశక్తి- కోవూరు

చిన్నారులకు విద్యనందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీఓ జ్యోతి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలోని అంగన్వాడీ కేంద్రాలను సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను తప్పనిసరిగా అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెలా 10వ తేదీలోగా చిన్నారుల బరువు, ఎత్తు తూచి సంబంధిత యాప్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించి రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు 6వ అదనపు జిల్లా జడ్జి (ఫ్యామిలీ కోర్టు)

E.P.No.183/2024
I.A.No.246/2023
O.S.No.131/2017

నెల్లూరు రఘురామిరెడ్డి - DHR

Vs

1. వెలికంటి వెంకట రత్నం
మరియు నలుగురు - JDR's

నోటీసు

To,
R3. **వెలికంటి వినోద్ కుమార్,** S/o **వి.వెంకట రత్నం**
R4. **పోలూరు బాలమురళి,** H/o లేట్ **హిమబిందు,**
R5. **పోలూరు హరి చందన,** D/o **బాలమురళి,**
డోరు నెం.20/1ఎ-8-298-1, 5వ వీధి, శివగిరి కాలనీ, మూలాపేట, నెల్లూరు నగరం, అను వార్లకు

పై నెంబరు DHR, JDR పై మార్టిగేజి పై మార్టిగేజి బాకీ రాబట్టుకొనుటకు వేసిన E.P.No. 183/2024, O.S.No.131/2017 పిటిషన్‌లో మీ నోటీసు నిమిత్తం **తే17-02-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ పైకోర్టులో హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. అట్లు తప్పినయెడల కేసు మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించెదరు గాన తెల్పడమైనది.

ఇట్లు
కె.అనంత సత్యనారాయణ, ఎం.కాం., బి.ఎల్.,
ఎస్‌పిఎస్ విజయ సారథి, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్స్, నెల్లూరు నగరం.
సెల్: **98855 92837**

ఎస్‌సి, ఎస్‌టిలకు కార్పొరేషన్ రుణాలివ్వాలి

ప్రజాశక్తి-కావలి

ఎస్.సి, ఎస్.టి కార్పొరేషన్‌ల రుణాలను వెంటనే ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి డిమాండ్ చేశారు.సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఆర్‌డిఒ ఎం. సన్నీ వంశీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు.ఆర్‌డిఒ తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులుఎస్.మల్లి మాట్లా డుతూ ఎస్.సి, ఎస్.టి కార్పొరేషన్ ల ద్వారా గతంలో సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ద్వారా ఎస్.సి,, ఎస్.టి కార్పొరేషన్‌లకు నిధులు వచ్చేవని తెలియజేశారు. ఈనిధుల ద్వారా ఎస్.సి, ఎస్.టిలకు 150 ఆటోలు, 100 ట్రాక్టర్లు, చిన్న కార్లు, వ్యాపారం పెట్టుకునేందుకు రుణ సౌకర్యం, మహిళలకు అంగళ్ళుపెట్టుకొనే ందుకు రుణ సౌకర్యంకల్పించేవారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌ల రుణాలను అమ్మకు వందనం పథకం కలిపివేస్తున్నారని తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు 8వేల కోట్లు ఎస్‌టి కార్పొరేషన్ రుణాలు రూ.3200 కోట్లు జమచేసుకొని అమ్మకు వందనం పథకంలో వేశారని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన దళిత,గిరిజనుల నోళ్లు కొడుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ రుణాలు ఇవ్వక పోవడం వలన గ్రామాలలో తండల్ వ్యాపా రస్తులు, ప్రయివేటు బ్యాంక్‌లు దోచుకుం టున్నాయని తెలిపారు. రుణ బారం కావడంతో పేదలుఇళ్ళువదిలి వెళ్లి పోతు న్నారని తెలిపారు.ఈవిధంగా ఆర్థికంగా దళిత గిరిజనులు చితికిపోతున్నా రని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఉపకరణాలు, ఆటోలు, కార్లు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో చలంచర్ల లక్ష్మయ్య, కత్తి వెంకటరత్నం, ఏ. బ్రహ్మయ్య, జరుగుమల్లి విజయ రత్నం, చలంచర్ల వెంకయ్య, సత్యవతమ్మ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న దళిత నాయకులు

వికలాంగత్వ పరీక్షల సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం వికలాంగ పింఛన్లు పొందుతున్న 50 మందిని సోమవారం డాక్టర్ నిఖిలారెడ్డి పర్యవేక్షణలో నిశిత పరిశీలన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ వికలాంగ పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరినీ వారి దగ్గర ఉన్న నిర్ణీత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ప్రస్తుతం వారి వికలాంగత్వం ఎలా ఉంది అనే విషయాలను నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఈ వికలాంగ పింఛన్లు పొందుతున్న వారందరికీ ముందురోజే ఏ సమయంలో ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి రావాలనే విష యాన్ని తెలియజేస్తున్నామని, వారు వారి దగ్గర ఉన్న నిర్ణీత దవీకరణ పత్రాలతో ఆధార్ కార్డు తీసుకొని ఈ పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఈ వికలాంగ పరీక్షలకు హాజరైన వారికి కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ఏసీలు సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

నిజమైన నాయకులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నమ్ముకున్న పార్టీని వీడకుండా ఉన్న నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు.స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపిలో కొనసాగుతూ అమ్ముడుపోయి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిని వదిలే ప్రసక్తి లేదని మండిపడ్డారు. వైసీపీ పార్టీలో కొనసాగుతూ అకస్మాత్తుగా వైస్ చైర్మన్ పదవి కోసమని తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయాలనుకున్నవారు పార్టీకి కాకుండా పదవికి రాజీనామా చేసుండాలన్నారు. నమ్మకద్రోహం చేసిన అటువంటి వారిపై తగిన ఆధారాలతో కోర్టులో కేసు వేయడం జరుగుతుందన్నారు. బుచ్చిరెడ్డిపాలెంకు నగర పంచాయతీ వచ్చింది జగన్మోహన్ రెడ్డి వల్లనేనన్నారు. అటువంటి నగర పంచాయతీ కార్యాలయంలో 18 కౌన్సిలర్లు తమ పార్టీకి చెందిన వారేనని మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. వైసీపీ తరపున గెలుపొందిన కౌన్సిలర్లకు అప్పటినుంచి వారిని తగిన రీతిలోనే గౌరవించామని నగదుకు అమ్ముడుపోయి పార్టీని విడిపోవడం మంచిది కాదని వారిపై మండిపడ్డారు.భవిష్యత్తులో ఎటువంటి పోటీలకైనా వెనుకాడమని మా నాయకుల జోలికి వస్తే సహించేది లేదని నిజమైన నాయకులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యానాద రెడ్డి, సాహుల్, ప్రమీలమ్మ, షకీలా బేగం, అనంతమ్మ, వైసిపి నాయకులు వీరి చలపతి మండల అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

మహాసభకు వెళుతున్న నాయకులు

మహాసభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఉలవపాడు

నెల్లూరు పట్టణంలో సోమవారం జరుగుతున్న 27 రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు మండలంలోని కరేడు ర్యాంపు లోని పి.టి.పి యూనియన్ నుంచి సవరం. శ్రీనివాసులు, మాదాల రమణయ్య, జి.వి.బి. కుమార్, గంజి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

ప్రజాశక్తి-కావలి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సిడాప్ సంయుక్తంగా ఈ నెల 4వ తేదిన కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడును.ఈ జాబ్ మేళాలో ఎయిరెటెల్ పేమెంట్ బ్యాంక్, అమర రాజా బ్యాటరీ, క్రిస్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలు కల్పించారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని, ఈ సదవకాశం సద్విని యోగం చేసుకోవాలని ఏపీ ఎస్.ఎస్.డీ.సీ. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూమ్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్ కు మార్, విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ టి. వీర రెడ్డిలు తెలియ జేశారు.జిల్లాలోని 10వతరగతి, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ,ఐటిఐ చదివిన నిరుద్యోగ యువత అందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొను యువతీ యువకులు ఆదార్ కార్డ్ జెరాక్స్ , బయో డేటా / రెస్యూమ్ తీసుకురావా లని కోరారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలని ఎంఇఒ-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నం వండే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా శుచి, శుభ్రత తప్పక పాటించాలన్నారు. మెనూ విషయంలో నిర్లక్ష్యం చూపితే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం 4
ఫిబ్రవరి 2025

కదంతొక్కిన ఎర్రసైన్యం

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరు నగరంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీతో నెల్లూరు నగరం ఒక్కసారిగా ఎరుపెక్కింది. ఎటుచూసినా మహాసభల హడావిడి కనిపించింది. రెడ్‌షర్ట్ వలంటీరుల కవాతు, విచిత్ర వేషధారణలు, ప్రజానాట్యమండలి వారి గీతాలు, నగర పురవీధులు హోరెత్తాయి. ప్రజలు చాలా రోజుల తరువాత సిపిఎం శ్రేణుల భారీ ర్యాలీ తిలకించారు. మహాసభలు మూడు రోజులు విజయవంతంగా ముగియడంతో ఆపార్టీ శ్రేణుల్లో ఉత్సాహం.. ఉత్తేజం.. ఉద్యమ స్ఫూర్తి కనిపించింది.

నెల్లూరు నగర పుంవీధుల్లో ఎర్రసైన్యం భారీ ర్యాలీ

విఎస్ఆర్‌ను అభినందిస్తున్న బృందాకారత్

చంటిబిడ్డతో ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన తల్లి

కార్యదర్శిగా ఎన్నికైన వి.శ్రీనివాసరావును ప్రజలకు పరిచయం చేస్తున్న బృందాకారత్

పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వద్ద ఎర్ర తోరణాలు

సభలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, బృందాకారత్

సుందరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఎ బేబీ

ప్రజలకు అభివాదం చేస్తున్న విఎస్ఆర్, ఎంఎ బేబీ

నివాళులర్పిస్తున్న బి వి రాఘవులు

నివాళులర్పిస్తున్న బృందాకారత్


నివాళులర్పిస్తున్న బృందాకారత్, విఎస్ఆర్

ప్రదర్శనలో డప్పు కళాకారుల విన్యాసం

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల కలయిక

రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ముందు వస్తున్న నేతలు

నివాళులర్పిస్తున్న అరుణ్‌కుమార్

సుందరయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న విఎస్ఆర్

నివాళులర్పిస్తున్న మూలం రమేష్

ప్రదర్శన అగ్రభాగాన నేతలు

ఆత్మకూరు బస్టాండ్ వద్ద కళాకారుల విన్యాసం

రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతులో ఒక భాగం

బహిరంగ సభవద్ద కళాకారులు నిరసన రూపం

గీతాలపన చేస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

బహిరంగ సభకు హాజరైన ప్రజలు (ఒక భాగం)

పేదలకు సంక్షేమ ఫలాలు అందనివ్వరా..

ప్రజాశక్తి-జలదంకి

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందనివ్వరా.. అంటూ చామదల గ్రామ టిడిపి నాయకుల తీరును సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ప్రశ్నించారు. సోమవారం జలదంకి తహశీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇంటి నివేసిన స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని అహర్నిశలు కృషి చేస్తుంటే, చామదల పంచాయతీలోని టిడిపినేత ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నార న్నారు. నిరుపేదలు ఇంటి నివేసిన స్థలాలు, ఇళ్ల నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో (సచివాలయంలో) నమోదు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిం చారు. అధికారులు, పాలకులు స్పందించి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేందుకు కృషి చేయాలన్నారు. చామదల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కొందరికి పనులు చూపించడం లేదంటూ జలదంకి ఎంపిడిఒ కార్యాలయ ఎఒ శ్రీధర్ దృష్టికి తీసుకొచ్చా మన్నారు. స్పందించిన ఎఒ, ఎపిఒ శ్యామలను పిలిచి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు చూపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బలిజేపల్లి వెంకటేశ్వ ర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వింజమూరు

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుల ప్రదర్శన కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమ వారం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఆర్ పిఎస్ తలపెట్టిన ఈ ప్రదర్శనకు తమమద్దతూ ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎస్‌సి వర్గీకరణ త్వరలో చేయడానికి సిద్ధంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, టిడిపి నాయకులు మాలేపాటి చైతన్య, బెజవాడ గురవయ్య మాదిగ, గొల్లపల్లి మోహన్ రావు మాదిగ, బుదాల ప్రేమ్ దాస్ మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, కొడవటికంటి రాజ్ కిరణ్, చెరుకూరి వెంకటేష్ మాదిగ, బొర్రా వెంగళరావు మాదగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, బి.లక్మణ్, పి.తిరుపతి, బర్రె అర్జున్ మాదిగ, ఎన్.మహేష్, కె.సుధాకర్, రాజేష్ బి.నారాయణ, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తి వద్ద 38 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు కలిగిరి ఎక్సైజ్ సిఐ షేక్.మహ్మద్ అబ్దుల్ జలీల్ తెలిపారు. గ్రామ సమీపంలో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుం డగా తమకు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేశామన్నారు. ఆ వ్యక్తిని అదుపు లోకి తీసుకొని మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించాలి

- నెల్లూరు రూరల్ మండలంలో భారీ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలందరూ ప్రశ్నించాలని సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం విఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 250బైక్‌లతో నిర్వహిస్తున్న భారీ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ భారీ బహిరంగ సభకు నెల్లూరు రూరల్ మండలంలోని గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి, సౌత్‌మోపూర్, కందమూరు, సజ్జాపురం, ములుమూడి, దేవరపాలెం, పొట్టేపాళెం, దొంతాలి, మట్టెం పాడు, మాదరాజగూడూరు గ్రామాల నుండి 250 బైకులతో కలసి 300 మంది నాయకులు ప్రదర్శనగా బయల్దేరి బహిరంగ సభను జయప్రదం చేశారు. వెల్లంటి ఈ సందర్భంగా

మాట్లాడుతున్న సిపిఎం నేత పొట్టేపాళెం చంద్రమౌళి

పొట్టెపాళెం చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు ఈ మహా సభలు ఎంతో ప్రత్యేకంగా నిలుస్తాయ న్నారు. రెండ్రోజుల క్రితం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై ఒక్క కమ్యూని స్టులు తప్ప ఇతర ఏ రాజకీయ పార్టీ కూడా నోరు మెదపడం లేదన్నారు. సమసమాజ స్థాపన కు కమ్యూనిస్టుల రాక అనివార్య మన్నారు. బహిరంగసభ జయ ప్రదానికి తరలివచ్చిన నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, సీనియర్ నాయకులు ముత్యాల.నాగయ్య, పల్లవరపు చెంచయ్య, పి.ప్రభాకర్, ఎస్.కె.అబ్దుల్లా, అట్ల.అనిల్, కట్టా శ్రీనివాసులు, ఎడవల్లి రమణయ్య, వి.వెంకట రమణయ్య, ఎం.పుల్లయ్య, జె.సందీప్, గుంతి.నాగరాజు, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్, పల్లవరపు సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తానయ్య, పలిగల రమణయ్య, వన్న రామచంద్రయ్య, జువ్వల రాగయ్య, పాదర్తి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

9న టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 9వ తేదీన అనంతసాగరంలోని టిజెఎన్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కు ప్రతిభా పాఠవ పరీక్ష నిర్వహిస్తున్నా రు. ఈ సందర్భంగా

ఆపస్ నాయకులు సోమవారం డాక్టర్ ప్రణీత్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ తమ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.15వేలు ఆర్థిక ప్రోత్సాహకాన్ని ఆపస్ నాయకులకు ఆందజేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మీరు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగస్వామినవుతానని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో ముఖ్యమైందని, విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం నెల్లూరు విఆర్‌సి గ్రౌండ్‌లో జరుగుతున్న బహిరంగ సభకు ఆత్మకూరు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దాదాపు 300మంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాసభలు చివరి రోజున ఆత్మకూరు బస్టాండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ ప్రదర్శనకు ప్రజలు వేలాదిగా తరలివస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్ రాజు, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం ఆత్మకూరు టౌన్ కమిటీ సభ్యులు ఆత్మకూరు నాగయ్య, ఎం.నాగేంద్ర, ఆత్మ కూరు బస్టాండ్‌శాఖ కార్యదర్శి ఎస్దాని, నాయకులు ఆళ్ల హాజరత్త య్య, మహేష్, జిలాని, సాలారుద్దీన్, మహబూబ్ బాషా, కళాకారులు గద్దర్‌బాబు, నూతలపాటి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ జయప్రదానికి మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ రాష్ట్ర మహాసభలు సింహపురిలో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా ఆత్మకూరు నుంచి జరిగే భారీ ర్యాలీలో, బహిరంగ సభకు ఎఎస్‌పేట మండలం నుంచి ప్రత్యేక వాహనంలో బయల్దేరారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగించడానికి సహకరించిన ప్రజలకు, సిఐటియు, యుటిఎఫ్ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి

పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌ను జిల్లా రైతుసంఘం, జన విజ్ఞాన వేదిక నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు గురై ఉదయగిరి ప్రాంత ప్రజలు ఎన్నో కష్టనష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ సంపాదన లేక వేరే ప్రాంతాలకు వలసలు పోతూ దుర్భరమైన పరిస్థితి నాటికి కూడా ఉండటం ఈ పరిస్థితి మారాలంటే ఈ ప్రాంతానికి సాగునీరు అంది ఇక్కడ వ్యవసాయం అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు బాగుండాలన్నారు. అందులో భాగంగా రైతుసంఘం, జెవివి నాయకులు వెలుగొండ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన వరికుంట పాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో రెండు టిఎంసిలు నీటి నిల్వ సామర్థ్యం కలిగిన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని సందర్శించారు. 1995లో శంకుస్థాపన జరిగి అప్పటినుండి నిర్మాణం కొనసాగుతూనే ఉంటూ ప్రస్తుతం 37 ఏండ్లు గడిచిన ఇప్పటికి పూర్తికాని ఈ రిజర్వాయర్ 80వేల ఎకరాల సాగునీటికి పరిసర ప్రాంతాల గ్రామాల తాగునీటికి ఉద్దేశించిన ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసుకోక రైతాంగానికి ఉపయోగపడకపోవడంతో రిజర్వాయర్ పరిస్థితిని పరిశీలన చేశామన్నారు. ఈ రిజర్వాయర్ సందర్శన అనంతరం రిజర్వాయర్ స్థితిని అక్కడి పరిస్థితిని గమనించి స్థానిక రైతులు గ్రామస్తులతో కలిసి చర్చించి రిజర్వాయర్‌కు

మాట్లాడుతున్న నాయకులు

రూ.400 కోట్లు నిధులు వెచ్చిస్తే పూర్తిస్థాయి సామర్థ్యంతో ఈ రిజర్వాయర్ ఉపయోగపడుతుం దన్నారు. దాని కారణంగా 80వేల ఎకరాల సాగులోకి వచ్చి మెట్టప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దాదాపు 2లక్షల మంది ప్రజలకు మంచినీరు అందుతుందని చర్చించారు. వెంటనే రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యాన్ని తీసుకుని వచ్చి ప్రజలకు అందుబాటులో తీసుకుని రావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాంత సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ అడ్వకేట్ కె.వి.శేషారెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి, ఎపి రైతుసంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్, జెవివి రాష్ట్ర నాయకులు కుమ్మిత శ్రీనివాస్ రెడ్డి, ఉదయగిరి డివిజన్ నాయకులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, నాయకులు రమణయ్య పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం విద్యార్థులకు ఆత్మకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి రాములు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. రహదారి చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మాసోత్సవాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఫలితాలు

వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

రెండురోజులు అనంతరం విజేతలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ వెరిఫికేషన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగ పింఛను పొందుతున్న వారి పింఛన్ల వెరిఫికేషన్‌ను సోమవారం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్

పింఛన్ వెరిఫికేషన్ చేస్తున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమ, మంగళ, బుధవారాల్లో వైద్య బృందం ద్వారా ఈ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఆత్మకూరు డివిజన్‌లోని అన్ని మండలాల పరిధిలోని ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పొందుతున్న వికలాంగులు వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు, ఏ మండలం వారికి ఏ తేదీల్లో హాజరు కావాలో సచివాలయ సిబ్బంది ముందుగానే తెలుపుతున్నారన్నారు. షెడ్యూల్ ప్రకారం వెరిఫికేషన్‌కు హాజరయ్యే వారు సదరన్ సర్టిఫికెట్, ఆధార్ జెరాక్స్ కాపీలను తీసుకుని రావాలని కోరారు.

నిరుపయోగంగా అగ్రిటెస్టింగ్ ల్యాబ్..

..- అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన వైనం
- ..ప్రారంభం ఎప్పటికో అని మెట్ట రైతాంగం ఆవేదన

ప్రజాశక్తి-ఉదయగిరి
గత ప్రభుత్వంలో లక్షల వ్యయంతో ఆర్భాటంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ నేడు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారి దర్శనమిస్తుందని నియోజకవర్గ రైతాంగం పెదవి విరుస్తున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనానికి మోక్షం ఉందా లేదా ఎన్నటికో అని మెట్ట ప్రాంత రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఈ భవనాన్ని 2023 జులై 8వ తేదీన నాబార్డ్ నిధుల కింద రూ.78.55 లక్షలతో ప్రారంభించారు. అప్పటి నుంచి నేటి వరకు ఆ భవనం తలుపులు తెరుచుకోలేదు. అలాగే భవనం శిథిలావస్థకు చేరుకోవడమే కాక భవనం ప్రాంగణంలో కొందరు ఆకతాయిలకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ నిరుపయోగంగా దర్శనమిస్తుంది.మెట్టప్రాంత రైతాంగం ఆవేదన..మెట్ట ప్రాంతానికి ఉపాధి పనులు లేక వ్యవసాయమే నమ్ముకున్న రైతులకు అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ఎంతో ఉపయోగ పడుతుందను కుంటే ప్రారంభం చేసి వాడుకులోకి తీసుకు రావడం మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు శాసనసభ్యులు స్పందించి అధికంగా వలసలు వెళుతున్న రైతన్న ఆపేందుకు నిరుద్యోగ యువ రైతాంగానికి మార్గదర్శిగా ఎంతగానో ఉపయోగపడే అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను వాడుకులోకి తీసుకురావాలని మెట్టప్రాంత రైతాంగం కోరుతున్నారు.

గ్రీవెన్స్‌కు అర్జీలు వెల్లువ

ప్రజాశక్తి-విడవలూరు
మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్‌కు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-విడవలూరు
మండల పరిధిలోని. విడవలూరు మన్మధరావు పేటలో చెలంచెర్ల క్రిష్ణయ్య(60) ఆకస్మికంగా మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులు సహకారంతో స్వచ్ఛందంగా నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్ కి దానం చేశారు. కుటుంబ సభ్యులు నేత్రాలను ఐ టెక్నీషియన్లు వేణు, వెంకటేశ్వర్లు సేకరించారు. కుటుంబ సభ్యులు సహకారం గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

'ప్రశాంతంగా వైస్ చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్ చైర్మన్‌ల ఎన్నికలో ఎక్స్ అఫిషియో హెూదాలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొనగా వైస్ ఛైర్మన్ ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన వైస్ ఛైర్మన్ ఎన్నిక మొదటి వైస్ ఛైర్మన్ పదవికి తెదేపా బలపరిచిన అభ్యర్థి 9వ వార్డు కౌన్సిలర్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి పోటీలో ఉండగా ఆయనపై 12వ వార్డు కౌన్సిలర్ వైసీపీ అభ్యర్థి కందుకూరి యానాధ రెడ్డి పోటీలో ఉన్నారు. 15 ఓట్ల తేడాతో తెదేపా అభ్యర్థి ఎరటపల్లి శివకుమార్ రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఎల్ శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. రెండవ వైస్ ఛైర్మన్ పదవికి

ఎన్నికైన అభ్యర్థికి పత్రం అందజేస్తున్న దృశ్యం

తెదేపా బలపరిచిన 8 వ వార్డు కౌన్సిలర్ పటాన్ నస్రీం పోటీలో ఉండగా వైసిపి అభ్యర్థి 16వ వార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ పోటీ పడగా టిడిపి అభ్యర్థి పటాన్ నస్రీం గెలు పొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ బలపరిచిన గెలుపొందిన అభ్యర్థులకు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మర్రిపాడులో పారిశుధ్యం అధ్వానం..

ప్రజాశక్తి-మర్రిపాడు
పల్లెల్లో పారిశుధ్యం క్షీణించింది. ఎక్కడ చూసినా మురుగు నీరు తిష్ట వేసి దోమలకు నిలయంగా మారింది. మండలంలోని పలు గ్రామాలలో చెత్తాచెదారం మురుగు కూపాలు పెరిగిపోయాయి. దాంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పల్లెల్లో ఇటీవల జ్వరాల బారినపడి కోలుకున్నారు. అనేక గ్రామాల్లో మురుగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయితీల్లో దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రేయింగ్‌తో పాటు వివిధ మందులు చల్లిన దాఖలాలు లేవు. దాంతో ఖాళీ మురుగు ప్రదేశాలు దోమల ఉత్పత్తికి కేంద్రాలుగా మారాయి. గ్రామాలలో ఆపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పాగింగ్ చేయక పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పారిశుధ్య చర్యలేవి..
పారిశుధ్య సమస్యను అరికట్టి దోమల వృద్ధిని నివారించేందుకు కనీస చర్యలు కానరావడం లేదు. మండల పరిధిలోని చాలా గ్రామాలలో ఖాళీ ప్రదేశాలలో చెత్త మురుగు కూపాలు పెరిగిపోయాయి. దాంతో దోమల వృద్ధి పెరిగింది. స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ పంచాయతీలు కాగితాలకే పరిమితమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో వీధుల్లో వ్యర్థ నీరు రోడ్లపై పారుతుంది. కొన్ని గ్రామాల్లో మురుగునీటి కాలువలు శుభ్రం చేయకపోవడంతో నివాసాల పక్కనే మురుగునీరు ఉండడంతో దుర్వాసన వెధజల్లుతుందని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి గ్రామాలలో పర్యటించి మురుగు నీటి సమస్యను పరిష్కరించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై మురునీరు

పొంచి ఉన్న ప్రమాదం.. భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-విడవలూరు
మండల పరిధిలోని అలగనిపాడు జెడ్‌పి హైస్కూల్ సమీపంలో గాల్లో దీపంలా పచ్చటి పొలాల్లో పడేందుకు సిద్ధంగా ఉంది, రైతులు పొంచి ఉన్న ప్రమాదాన్ని చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఊగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే హై స్కూల్ ఉన్నందున ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదం నుంచి రైతులను పొలాలను కాపాడాలని కోరుతున్నారు.

అనధికార లేఅవుట్‌ల పై చర్యలు..

ప్రజాశక్తి-కావలి
కావలి పురపాలక సంఘ పరిధిలోని అనధికార లే అవుట్ ల విషయమై, ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నామని కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం కావలి పట్టణం లోని వెంగాయగారి పాలెంలోని స. నెం. 1329,1330,1331,1332,1333లలో గల 4 ఎకరాల విస్తీర్ణం లో గల అనధికార లే అవుట్‌లను గుర్తించమని తెలిపారు. ఈ లే అవుట్ ల పరిధిలో గల ప్లాట్లు, సరిహద్దు రాళ్లను, రోడ్లను, జెసిబి ద్వారా తొలగించారు. నుడా అనుమతి పొందిన లే అవుట్ లలో ఆక్రమణ చేసిన కాలువలను, తిరిగి పునరుద్ద రించారు. సదరు లే అవుట్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వబడవని,ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించుటకు ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు.

డాక్టర్ రామస్వామికి అభినందన

ప్రజాశక్తి-కావలి
మనసున్న మంచి వ్యక్తి డాక్టర్ మంచికంటి రామస్వామిని సోమవారం ఆయన జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని. శాలువ కప్పి, పండ్లు ఇచ్చి, ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తాతో పాటుగా పట్టణ ఆర్యవైశ్యులు. బచ్చు వెంకట మాధవరావు. తంగుటూరి రాజేష్ లు పాల్గొన్నారు.

మితిమీరుతున్న మద్యం ప్రియుల ఆగడాలు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అనుమసముద్రం పేటలో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తున్నారని, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అనుముసముద్రంపేటలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్ అమ్మాజాన్ దర్గా సుమారు 300 సంవత్సరాల పురాతనమైన దర్గా అని, ఈ విషయం కొంచమైనా ఆలోచన చేయకుండా, దర్గా సెంటర్లోని యువకులు, దర్గా ప్రదేశాల్లోనూ, బహిరంగ ప్రదేశాల్లోనూ, ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి చున్న, దృశ్యాలు ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్నా యన్నారు. దానంతటికి కారణం దర్గాకు, ఇటు బస్టాండ్ సెంటర్‌కు దగ్గరలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటివి ఎక్కువగా జరగడమేనని, కావున ఈ విషయాన్ని ఉన్నత అధికారులు గుర్తించి, పోలీసు అధికారులు దానిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సందర్భాలు మళ్లీ పురావృతం కాకుండా దర్గా పవిత్రతను కాపాడాలని, హిందూ, ముస్లిములకు ఆరాధ్య దైవమైన అమ్మాజాన్ దర్గా పవిత్రతను కాపాడాలని కోరుతున్నారు.

ప్రజా అజెండాతో రాజకీయ పోరాటం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి . ఉమామహేశ్వరరావు, డి రమాదేవి, మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ సిపిఎం అని, అందుకే ప్రజా అజెండాపై రానున్న కాలంలో రాజకీయ పోరాటం నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నగరంలో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చివరి రోజైన సోమవారం మహాసభలకు హాజరైన సిపిఎం రాష్ట్ర సెక్రటిరియేట్ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లకు ఒక సారి జరిగే మహాసభ రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో ఏయే అంశాలపై ప్రధానంగా పోరాటాలు చేయనున్నది అన్న అంశంపై తీర్మానం చేసుకున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న టువంటి విధానాలు నేటి వరకు పరిశీలిస్తే ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా లేవన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని తమ ఇష్టాను సారంగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం నష్టాలల్లో ఉందని చెప్పడం దారుణమన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకోకపోతే రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. దీనికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 ప్రకటించిందని, దానిని పరిశీలిస్తే రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించిన దాఖలాలు లేకపోగా వాటి సాధన కోసం చేయాల్సిన కృషి తదితర అంశాలపై నిర్ధిష్టత కనిపించలేదన్నారు. ఈ విజన్‌లో కార్పొరేట్‌లకు మేలు చేసే విధానాలు ఉన్నాయి తప్ప , ప్రజలకు మేలు చేసేవి లేవన్నారు. ప్రజలపై భారాలు మోపడం,రాష్ట్ర సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ల చేతుల్లో పెట్టే విధంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్రం నుంచి విభజన చట్టంలోని హామీలను ఏమి తీసుకొచ్చారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పరిశీలిస్తే అర్ధమవు తుందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలి, గతంలో ఈ అంశంపై కేంద్రంతో పోరాటం చేసిన వారిలో వీరు కూడా ఉన్నారన్నారు. విభజన చట్టానికి సంబంధించిన హామీల ప్రస్తావన చేయలేదు, అడిగే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. అప్పుల్లో ఉన్న ఎపిలో అభివృద్ధి ఏ విధంగా సాధించి తీరుతారో అర్థం కావడం లేదన్నారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ఎటువంటి ప్రకటన చేయకపోగా కార్పొరేట్ శక్తులు అభివృద్ధికి పరోక్షంగా సహకరిస్తూ వేలాది ఎకరాల రైతుల భూములను కేటాయించేందుకు సిద్ధపడుతుందన్నారు. రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని, రాష్ట్ర రాజధాని అమరావతి అని నిర్ణయిస్తూ చట్టం తీసుకురావాలన్నారు. గతంలో సెజ్‌ల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు భూములు కేటాయిస్తే ఆ పరిశ్రమలు నేటి వరకు స్థాపన కాలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తే పన్ను రాయితీల ద్వారా పరిశ్రమల స్థాపన సులువుగా జరిగిపోతాయని, దీని వల్ల నిరుద్యోగ సమస్య తీరిపోయి ఉపాధి అవకాశాలు మెరుగుపడ తాయన్నారు. దీని వల్ల రాష్ట్రం సులువుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో వామపక్ష శక్తులను కూడగట్టి ప్రజాతంత్ర శక్తులను , లౌకిక శక్తులను కూడగట్టి వారందరితీ విశాలవంతమైన ప్లాట్‌ఫారం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేం దుకు తాము నిలబడతామని ఈ మహాసభ తీర్మానించిందన్నారు. ఈ విషయాన్ని గ్రామ గ్రామాన క్రింది స్థాయికి తీసుకెళ్లి ప్రజలను సమీకరించి రాబోవు కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు ఈ మహాసభ దిశా నిర్దేశం చేసిందన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ డి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ది కోసం ప్రజలందరినీ కలుపుకోవడం తోపాటు ప్రజాసంఘాలు, ఇతర వామపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఉద్యమం చేపట్టాలని ఈ మహాసభ నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గంలోకి మళ్లీ 'మూలం'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గంలోకి మళ్లీ మూలం రమేష్‌కు అవకాశం దక్కింది. నగరంలోని సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)లో మూడు రోజులు జరిగిన మహా సభల్లో చివరి రోజు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. నెల్లూరు జిల్లా కార్యదర్శిగా మూలం రమేష్ ఉన్నారు. రాష్ట్ర వ్యాపితంగా మొత్తం 15 మందితో నూతన కార్యదర్శివర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో రమేష్‌కు అవకాశం లబించడంతో పార్టీ నాయ కులు, కార్యకర్తలు అబినందనలు తెలిపారు..

మూలం రమేష్

జక్కా వెంకయ్య జ్యోతిని అందుకుంటున్న నేతలు

జక్కా వెంకయ్య జ్యోతి రాక

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆపార్టీ సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య స్వగ్రామం దామరమడుగు నుంచి నాయకులు, కార్యకర్తలు అమరజ్యోతి తీసుకొచ్చారు. మహాసభ వేదిక వద్దకు రాగానే ఒక్కసారిగా జక్కా వెంకయ్య అమరహే.. సాధిస్తాం... సాధిస్తాం జక్కా వెంకయ్య ఆశయాలను అంటూ నినదించారు. ఈ జ్యోతిని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు , సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అందుకున్నారు.

మహాప్రదర్శనలో సిపిఎం అగ్రనేతలు బృందాకారత్, ఎంఎ బేబి, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

రెడ్ షర్ట్ మహిళా వలంటీర్ల కవాతు

మహాసభలో క్యూబా సహాయ నిధిని స్వీకరిస్తున్న ఎంఎ బేబి, బి వెంకట్

క్యూబా సహాయ నిధి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

క్యూబా దేశంలో అగ్రరాజ్యాల దౌర్జనాన్ని సిపిఎం రాష్ట్ర మహాసభల తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ దేశానికి సిపిఎం తమ పూర్తి మద్దతు తెలిపింది. సిపిఎం కేంద్ర నాయకత్వం క్యూబా సహాయ నిధి ఇవ్వాలని పిలుపు నిచ్చింది. సోమవారం భోజన విరామం సమయంలో ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి,. బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, కేంద్ర పార్టీ నుంచి వచ్చిన అరుణ్‌కుమార్ జోలిపట్టారు. మహాసభకు వచ్చిన ప్రతినిధులు తమ వంతు సాయం అందించారు. ఈ నిధిని ఆ దేశానికి పంపుతామని ప్రకటించారు.